
# పెంపుడు కొడుకు



Balu

— కంచుమర్తి వెంకటేశ్వర రావు

ఒకసారి వచ్చి చూసి వెళ్లమని ఎన్ని ఉత్తరాలు వ్రాసినా రానందుకు కొడుకుల మీద కోపం రాలేదు.

వెల రోజుల క్రితం ఆస్తులు పంచండంటూ వాళ్ళు వ్రాసిన ఉత్తరాలు చూసి కూడా కోపం రాలేదు.

"మీ ఇష్టం వచ్చినట్లు చేస్తాను రండని వ్రాసిన ఉత్తరానికి పరుగెత్తుకుంటూ వచ్చిన కొడుకుల ఆస్తి వ్యామోహం చూసిన తర్వాత కూడా కోపం రాలేదు.

కానీ ...

భాస్కరంను వేరుచేసి మాట్లాడుతుంటె మాత్రం కొడుకులపై పట్టరాని కోపం వచ్చింది మాధవరావుకు.

"సొంత కొడుకులతో సమానంగా పెంపుడు కొడుక్కి కూడా ఆస్తి ఇవ్వాలా" అన్న పెద్దకొడుకు రామారావు మాటలకు నిర్ఘాంతపోయాడు మాధవరావు.

భాస్కరం పెంపుడు కొడుకని తనెప్పుడూ భావించలేదు. భాస్కరం తనకెంతో సేవ చేస్తున్నాడు తనను కన్నతండ్రి కంటె ఎక్కువగా గౌరవిస్తున్నాడు. తనంటె ఎంతో భక్తి. తన కోసం ఏమైనా చేస్తాడు. తెలిసిన బంధువులకు తప్ప మరెవరికి తెలియదు భాస్కరం తన పెంపుడు కొడుకని. రక్తం పంచుకుని పుట్టినంత మాత్రాన తనను పెంపుడు తండ్రిగా ఎప్పుడూ భావించలేదు భాస్కరం. కన్నతండ్రిగా గౌరవిస్తాడు.

ఈ రోజు రామారావు, చిన్నకొడుకు మధు భాస్కరంను వేరుగా చూస్తుంటే గుండెల్ని కెలికినట్టయింది మాధవరావుకు.

............

పెళ్ళయిన ఐదు సంవత్సరాల వరకు పిల్లలు పుట్టలేదు మాధవరావు, మాణిక్యంలకు. మరిక పిల్లలు పుట్ట రన్నట్టుగా బాధపడ్డారిద్దరూ. మాధవరావు ఒకసారి బంధువులింటికని పెళ్ళికని వెళితే ఒకతను ఒక అబ్బాయిని చూపించి ఇష్టమైతే పెంచుకోమన్నాడు. ఐదేళ్ళ భాస్కరంను చూసిన మాధవరావు హృదయంలో ఏదో తెలియని అభిమానం కలిగింది. ఆ కుర్రవాడి తల్లిదండ్రుల చరిత్ర తెలుసుకున్నా అంతగా పట్టించుకోలేదు. పెంచుకోవాలని నిర్ణ యించుకున్నాడు

భాస్కరంను ఇంటికి తీసుకొచ్చి విషయం చెప్పాడు మాణిక్యంకు మాధవరావు. మాణిక్యం కూడా సంతోషించింది.

రోజులు గడుస్తున్నాయి.

భాస్కరం వాళ్ళకు బాగా దగ్గరయ్యాడు.

మరో సంవత్సరానికి రామారావు పుట్టేడు.

భాస్కరం వచ్చిన వేళా విశేషమని మాధవరావు, మాణిక్యంల నమ్మకం. అందుకే భాస్కరం అంటె ప్రేమ, అభిమానం.

తరువాత మధు, అమ్మాయి పుట్టేరు.

మాధవరావు దంపతులు పొంగిపోయారు ముగ్గురు కొడుకులని.

ఏళ్ళు పెరుగుతున్నారు

పదవతరగతితో చదువుకు స్వస్తి చెప్పి తండ్రికి తోడుగా వ్యవసాయం చెయ్యడం ప్రారంభించాడు భాస్కరం.

కాలేజీలో చేరారు రామారావు, మధు.

బి. ఇ; చదువుతానని రామారావంటె ఎమ్. ఎస్‌సి చేస్తానని మధు చెప్పాడు. వాళ్ళ యిష్టాలకు కాదనలేక ఒప్పుకున్నాడు మాధవరావు. అయితే ఎప్పటికప్పుడు పొలం మీద అప్పుతేవలసి వచ్చేది. ఆ విషయాలన్నీ స్వయంగా చూసేవాడు భాస్కరం.

"ఏమిటో వీళ్ళ చదువులు ... ఉన్న ఆస్తంతా వీళ్ళ చదువులకే అయ్యేలాఉంది." అని మాధవరావంటె చిన్నగా మందలించేవాడు భాస్కరం.

"నాన్నగారూ ... తమ్ముళ్లకు పెద్ద పెద్ద ఉద్యోగాలొస్తాయి. అప్పుడు వాళ్ళ సంపాదించింది మనది కాదా" అని చెప్పి డబ్బు కావాలంటూ రామారావు, మధుల ఉత్తరాలు వచ్చిన మర్నాడే ఎక్కడో దగ్గర తెచ్చి ఎమ్. ఒ. చేసేవాడు భాస్కరం.

రామారావు, మధుల చదువులు పూర్తవడం, వెంటనే ఉద్యోగాలు రావడం జరిగాయి. రామారావుకు హైదరాబాదులోని పెద్ద కంపెనీలో ఇంజనీయరు, మధుకు లెక్చరరుగా ఉద్యోగాలొచ్చాయి.

కొడుకులని చూసి పొంగిపోయారు మాధవరావు, మాణిక్యం.

ముగ్గురు కొడుకులకూ పెళ్లిళ్లయ్యాయి.

భాస్కరం, అతని భార్య మాధవరావును, మాణిక్యంలను కంటికి రెప్పలా చూసుకుంటున్నారు ఎక్కడో దూరంగాఉన్న రామారావు, మధు సంవత్సరానికొకసారి వచ్చి వెళ్లిపోతారు. నాల్రోజులు వాళ్లకు ఉందామని ఉన్నా పగర జీవితానికి అలవాటుపడ్డ కోడళ్ళు మాత్రం వచ్చిన రోజునే తిరుగుప్రయాణానికి ముహూర్తం పెట్టేసేవారు.

ఆ రోజు మాధవరావుకు పొలం నుండి వస్తుంటె గుండెపోటు వచ్చింది. అక్కడ నుండి మొదలైంది అతని ఆరోగ్యం క్షీణించడం. చాలా జాగ్రత్తగ ఉండమని డాక్టర్లు చెప్పడంతో పొలానికి వెళ్లవద్దని చెప్పి పనులన్నీ చెయ్యడం ప్రారంభించాడు భాస్కరం.

'నాన్నగారి ఆరోగ్యం బాగాలేదు. ఒకసారి వచ్చి వెళ్లండ'ని భాస్కరం ఎన్ని ఉత్తరాలు వేసినా 'సెలవులు లేవు తర్వాత వస్తామ'ని తిరుగు సమాధానాలొచ్చేవి.


ఒకరోజు రామారావు 'ఇక్కడ ఇల్లు కొనాలనుకుంటున్నాము. ఆఫీసు కొంత లోను ఇస్తుంది. ఇంకా డబ్బు చాలా అవసరమవుతుంది. నా వాటా పొలం అమ్మి డబ్బు ఇప్పు ఏర్పాట్లు చెయ్యండి' అని లెటరు వ్రాసేడు.

అంత డైరక్టుగా మధు అడగకపోయినా అన్నయ్యకు డబ్బు అవసరముందట కదా ... ఆస్తి విషయంలో మీరాలోచించండని వ్రాసేడు.

కొడుకులిద్దరి ఉత్తరాలవి ....

ఆస్తులు పంచమని ...

ఆ ఉత్తరాలు చదివిన మాధవరావు



డా॥ పి. వి. కె. రావ్, B. A.,

వైద్య విద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.



వివాహము వాయిదా వేయ నవసరం లేదు. హస్తప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్,

టి. బి. రోడ్, తెనాలి.

ఫోన్ : 3700 & 4010.



సినీతారలు

మీకు నచ్చే నలుగురి తారల సెక్సీ ఫొటోసెట్ 10 రూ. మీరు మెచ్చే ఒక నటి,నటుడి ఫొటో సెట్ 5 రూ. నటీనటుల అడ్రసులగల డైరీ 2 రూ. కావలసినవారు M.O. చేయండి.

వై. కె. మూర్తి, పాలంవారి వీధి, విజయవాడ-2



మీకు బేబీ/బాబు కావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయిరి. ఇచ్చినయోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయం వీధి, తెనాలి—2. | 2వ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3.


## పెంపుడు కొడుకు

మాట్లాడలేదు కానీ మాణిక్యం మాత్రం విగిరిపడింది.

"వీళ్ళ చదువులకు ఉన్న పొలంలో సగం అమ్మేసాం. ఆ మాత్రం విశ్వాసం లేకుండా ఉన్న ఆస్తిని కూడా వాటాలు వెయ్యండని ఉత్తరాలు ఎలా రాయగలిగారు. వీళ్ళు ఎందుకిలా తయారయ్యారు."

మాధవరావు మాణిక్యంను వారించాడు.

"మాణిక్యం ... వాళ్ళు అడగడంలో తప్పేమీలేదు. ఈ ఆస్తి ఎప్పటికైనా పిల్లలకు చెందవలసిందే కదా ... ఆఖరున మనకు మనముగా వాళ్ళకు ఇవ్వాలనుకున్నాం. కానీ వాళ్ళు ఇప్పుడే అడుగుతున్నారు అంతే తేడా."

కొడుకులకు ఉత్తరాలు వ్రాసేడు రండని.

ఆ రాత్రే మళ్ళీ గుండెనొప్పి వచ్చింది మాధవరావుకు.

మరోసారి రాకుండా జాగ్రత్తపడమని డాక్టరు చెప్పడంతో భయం పట్టుకుంది భాస్కరం, మాణిక్యంలకు

ఉత్తరం అందిన మూడో రోజే వచ్చారిద్దరూ

"రామారావ్ ... ఆస్తి పంచడం మీ అందరికీ ఇష్టమైతే నేను అడ్డు చెప్పను. రేపో, ఎల్లుండో నా దారి నేను చూసుకుంటాను. అప్పుడైనా ఇవ్వవలసిందే కదా... మీ అవసరాలు మీకుంటాయి. అందుకే మీ కోరిక నేనెందుకు కాదంటాను. ఆస్తి ఎంతో మీకు తెలుసు మీ చదువులకు ఎంత అమ్మేనో మాత్రం మీకు తెలియదు. అది నేను చెప్పను. ఎందుకంటె మిమ్మల్ని చదివించడం తండ్రిగా నా బాధ్యత. మిగిలిన ఆస్తిని ముగ్గురికి సమానంగా పంచుతాను" అని వివరించాడు మాధవరావు

అప్పుడే భాస్కరం గురించి అన్నాడు రామారావు.

"పెంపుడు కొడుక్కి కూడా సొంత కొడుకులతో సమానంగా ఆస్తి ఇవ్వాలా" అని.

చివుక్కుమంది మాధవరావు మనస్సు.

అక్కడే భాస్కరం ఆ మాటకు తల వంచుకుని బయటకు వెళ్ళిపోయాడు. ఇన్ని సంవత్సరాలు వాళ్ళ ప్రేమ, ఆప్యాయతలను అందుకున్నాడు గానీ తను పెంపుడు కొడుకనే భావం కలగనీయలేదు. ఈ రోజు రామారావు ఆ మాట అనగానే హృదయమంతా ఆవేదనతో నిండిపోయింది భాస్కరంకు.

భాస్కరం కన్నీటి చుక్కలు మాధవరావు కంటనుండి తప్పించుకోలేక పోయాయి

అలా బయటకు వెళ్ళిన భాస్కరంను చూసిన మాధవరావుకు మరి మాటలు రాలేదు.

భర్త పడుతున్న మానసిక వ్యధను అర్థంచేసుకున్న మాణిక్యం కొడుకుల మీదకు విరుచుకుపడింది.

"ఒరేయ్. భాస్కరం పెంపుడు కొడుకే కాదనం. కానీ వాడు మనకెంతో సేవలు చేస్తున్నాడురా. చదువులకోసం, ఉద్యోగాల కోసం మీరు దూరంగా వెళిపోతే నన్ను, మీ నాన్నగారిని, కంటికి రెప్పలా చూసుకుంటూ ఈ ఇంటి బరువు బాధ్యతలను పైన వేసుకుని భరిస్తున్నాడురా మీరీనాడు గుర్తు చేసేవరకు మాకు భాస్కరం పెంపుడు కొడుకనే విషయం జ్ఞాపకం లేదు. మీరు ఒప్పుకోనంత మాత్రాన ఆస్తిపై వాడికా హక్కు లేదని ఎవరు చెప్పగలరు."

బయట నిలబడి అంతా వింటున్న భాస్కరం తల్లి మాటలకు లోపలకు వచ్చాడు.

"నాన్నగారూ ... తమ్ముడు చెప్పిందే న్యాయం. అమ్మ, మీరు చెప్పినంత మాత్రాన చట్టం ఒప్పుకుంటుందా ... మీ దృష్టిలో మీకు ముగ్గురు కొడుకులు. కానీ బయట వాళ్ళకు, చట్టానికి ఋజువులు ప్రకారం తెలిసింది మీకు ఇద్దరే కొడుకులని ఆస్తిపై నా కెటువంటి హక్కులేదు. తమ్ముళ్ళిద్దరికి

(60వ పేజి చూడండి)

### తేడా

అన్నీ వున్నవాడు
జీవితాన్ని
టెక్నికలర్
స్టీరియో సౌండ్‌తో
చూస్తే
సామాన్యుడు
ఆ సారాన్నే
బ్లాక్ అండ్ వైట్‌లో
చూస్తాడు.

— తిరునగరి వెంకట నారాయణమూర్తి

అస్తిని సమానంగా పంచండి. మీ అభిమానమే నాకు ఆస్తి'' భాస్కరం మాటలకు నోటంట మాటలు రాలేదు మాధవరావు, మాణిక్యంలకు.

* * *

ఆలోచనలకు స్వస్తి పలికి ఒక నిర్ణయానికి వచ్చాడు మాధవరావు మర్నాడు ఎంతమంది వద్దన్నా వినకుండా రిక్షాలో బయటకు వెళ్ళాడు. అంత నీరసంలో అలా బయటకు వెళుతున్న మాధవరావుగారిని వింతగా చూసారుగాని ఎందుకు, ఎక్కడకు వెళుతున్నారో ఎవరికీ అర్థంకాలేదు. తోడుగా భాస్కరంను తీసుకువెళ్ళారు.

ఉదయం అలా వెళ్ళిన మాధవరావుగారు ఆ సాయంత్రం తిరిగొచ్చారు. అతని చేతిలోని కాగితాలను వింతగా చూసారుగాని ఏమిటని అడగలేదు ఎవరూ.

రామారావు, మధు ప్రయాణానికి పెట్టెలు సర్దుకుంటున్నారు.

కొడుకుల హడావిడి కనిపెట్టిన మాధవరావు ఇద్దరినీ పిలిచాడు.

కొడుకులను ఆస్థితిలో చూస్తున్నా మాధవరావుకు వచ్చే ఆవేశాన్ని ఆపుకోవడం కష్టమైంది.

గుండెలో చిన్నగా నొప్పి మొదలైంది.

తమాయించుకున్నాడు

మాధవరావు ఆస్తులు పంచిన కాగితాలను ఇద్దరికీ అందించాడు. భాస్కరంకు ఓ కవరు ఇచ్చాడు.

# పెంపుడు కొడుకు

[10వ పేజీ తరువాయి]

ఆ కవరులోని కాగితాలను ప్రక్కింటి పరంధామయ్యగారు చదివి వినిపించగానే అందరూ కొయ్యబారిపోయారు.

భాస్కరంను చట్టప్రకారం దత్తత తీసుకున్నట్టు వ్రాయించిన కాగితాలవి. వాటి ప్రకారం అన్నింటిలోనూ భాస్కరం భాగస్వామి.

ఈ వింత చర్యకు రామారావు, మధు వింతగా చూసారు తండ్రి వైపు. భాస్కరంను గుర్రుగా చూసారు ఆస్తికోసం ఇప్పటికిప్పుడే ఈ తతంగమంతా భాస్కరమే జరిపించి ఉంటాడని తండ్రెదుటే భాస్కరంను చెడామడా తిట్టడం మొదలు పెట్టాడు రామారావు.

''పెంచి పెద్ద చేసినందుకు కృతజ్ఞత కూడా లేదు'' కసితీరా గట్టిగా అన్నాడు మధు.


అంతా అయోమయంగా ఉంది మాణిక్యంకు

భర్త చేసిన దాంట్లో తప్పు లేకపోయినా ఇంత అర్ధాంతరంగా ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారో అర్థం కాలేదు. అయితే ఏదో బలమైన కారణం ఉండవచ్చునని గ్రహించిన మాణిక్యం రెట్టించి అడగలేదు.

అంతా చూస్తున్నాడే తప్ప నోటంట మాట రాలేదు భాస్కరంకు.

## వద్దంటే డబ్బు!

పశ్చిమజర్మనీలో ఆల్ఫ్రెడ్ స్పీడెన్ అనే వ్యక్తికి వద్దనుకుంటున్నా డబ్బు లభిస్తున్నది. ఆల్ఫ్రెడ్ 25 సంవత్సరాల క్రితం తన31వ యేట ఉద్యోగం నుండి మానుకోవల్సి వచ్చింది. ఆ తరువాత వెంటనే మరో ప్రైవేటు కంపెనీలో రెట్టింపు జీతంతో మరో ఉద్యోగం లభించింది అయినా అంతకు మునుపు చేసిన ఉద్యోగానికి అప్పటి నుండి పెన్షన్ లభిస్తున్నది. ఈపెన్షన్ 199 మార్కులతో ప్రారంభమై 1650 మార్కులకు పెరిగింది. మరోచోట పని చేస్తున్నాడు కనుక ఈ పెన్షను అంగీకరించటం సబబు కాదని ఆయన ఎంతచెప్పినా అధికారులు ఒప్పుకోలేదు. ప్రభుత్వ నియమం ప్రకారం అతను పెన్షను తీసుకోవాల్సిందేనని వారు ఖచ్చితంగా తెలియ చేశారట!




''రామారావ్... ఈ ఆస్తిమీది. దీనిపై మీకు సర్వహక్కులున్నాయి. నాకు ముగ్గురు కొడుకులనుకున్నాను గాని మీరు గుర్తు చేసేవరకు తెలియదు ఇద్దరే కొడుకులని. చూసారా ఎంత చిత్రంగా ఉందో...భాస్కరం ఈ ఇంటికి పెంపుడు కొడుకుగా మీరు భావించారు. కానీ, నా దృష్టిలో పెద్ద కొడుకు. అన్ని విషయాలపై హక్కు భాస్కరంకు ఉందని నేననుకుంటున్నాను. అలా లేదని చట్టాల సాక్ష్యంతో మీరంటున్నారు. చిన్నప్పుడే దత్తత తీసుకున్నట్టు కాగితాలు వ్రాయించుకుంటె ఈనాడు మీకు ఇంత వివరణ ఇవ్వవలసిన అవసరం వచ్చేది కాదు.

ఆ అవసరం రాదనుకున్నాను. మీరు భాస్కరంను ఇంతగా వేరుచేస్తారని ఆలోచన నాకు ఆనాడు కలిగిఉంటె ఈ పని అప్పుడే చేసేవాడిని. అవసరం వచ్చింది కాబట్టే ఈరోజు ఈ పని చేయకతప్పలేదు.

ఇప్పుడు భాస్కరంకు అన్ని విషయాలపై హక్కులున్నాయి.

ఒక్కవిషయం... ఈ ఆస్తిలోని వాటా కోసం భాస్కరం నన్ను అడగలేదు. నన్ను




# పారితోషికాలు

ఆఫీసులలోను, విద్యాలయాలలోనూ, మరికొన్ని యితర సంస్థలలోనూ పని చేస్తూ వున్న – చివరి తరగతికి చెందిన స్వల్ప జీతగాళ్ళు ఏడాదికి ఒకసారో – రెండు సార్లో – దసరాకో, దీపావళికో, పెద్ద పండగకో ఒక చందా పట్టిక తెచ్చి తమ సంస్థలల్లో పని చేసే ఉద్యోగుల వద్ద ఇనాములు – మామూళ్ళు వసూలు చేసి పంచుకోవడం పరిపాటి. ఇది యాచన కాదనీ, హుందాగా ఉన్న సంప్రదాయమనీ వారు భావిస్తారు. చందా పట్టిక చూచిన వారందరూ తప్పకుండా కొంత డబ్బు ఇస్తూ వుంటారు. ఈ సంప్రదాయం ఎలా వాడుకలోకి వచ్చిందో ఊహించవచ్చు కొంత.

ఏదయినా పని తొందరగా జరగాలంటే— దానికి సంబంధించిన వారు సంతోషంతో దానికి పూనుకోవాలి. వారికి కొంత డబ్బిచ్చి సంతోష పెడితేనే ఆ పని జరుగుతుంది. పూర్వం ప్రభువుల దర్శనం దొరకాలంటే ద్వారపాలకుల దయను మొదట సంపాదించడానికి వారికి కొంత ముట్టజెప్పేవారవి తెలుస్తూ ఉన్నది. ఇలా ప్రారంభమైన ముడుపులు వసూళ్ళుగా మారి క్రమక్రమంగా అందరికీ ముట్టుతూ మామూళ్ళయినట్లు కానవస్తుంది.

ఏ పారిశ్రామిక సంస్థలలోనో, పని చేసే వారికి ప్రోత్సాహం ఉంటే ఆయా పనులు చక్కగా తయారవతాయి. పారితోషికాలు ఇస్తే పని చేసే వారికి ఉత్సాహం కలిగి చేసే పనిలోనూ, తయారయే వస్తువులోనూ నాణ్యత కనబడుతుంది. పారితోషికాల కయే వ్యయం తక్కువ వాటి మూలంగా పని చేసే వారి వల్ల కలిగే ఫలం ఎక్కువ కార్మికులను సంతృప్తి పరిస్తేనే కర్మాగారాల యజమానులకు ఎక్కువ లాభం సంపాదించడానికి వీలు కలుగుతుంది. యజమానులకూ, పని చేసేవారికీ నడుమ తగాదాలు లేకుండా సామరస్యంతో ఆయా పనులు బాగా జరగడానికి ప్రోత్సాహకరాలైన పారితోషికాలు ఎంతో దోహదం చేస్తాయి. కార్మికులలో పోటీలు ఏర్పడి చురుకుదనం కలుగుతుంది. ధైర్య సాహసాలు పెంపొందడానికి పారితోషికాలను ఇవ్వడం, పతకాలను ప్రదానం చెయ్యడం ప్రతి సంవత్సరమూ జరుగుతూనే ఉంటుంది. వ్యవసాయ రంగంలో కూడా ప్రశంసా పత్రాలనూ, పతకాలను ఇచ్చి కర్షకులకు ప్రోత్సాహం కలిగిస్తే ఆహార ధాన్యాల ఉత్పత్తిలోనూ, ఇతర వస్తువుల తయారీలోనూ అభివృద్ధి కనబడుతుంది. దాని మూలంగా తాము బాగుపడడమే కాక— దేశం మొత్తానికే ఎంతో మేలు చేసిన వారు కాగలరు. పారితోషిక ప్రదాన పద్ధతి ఎంతో ప్రయోజనకారి అని చెప్పవలసి ఉన్నది.

---

మీ పెద్దకొడకుగా భావించండి చాలు అన్నాడు. అందుకే ఆస్తి అంతా మీ ఇద్దరికి ఇస్తున్నాను. కానీ ఒక్క హక్కు మాత్రం భాస్కరంకు ఇస్తున్నాను'' అని చెప్పడం ఆపి కొడుకులను చూసాడు మాధవరావు.

అప్రయత్నంగా అతని కళ్ళల్లోంచి రెండు కన్నీటి చుక్కలు రాలాయి.

''భాస్కరం పెంపుడు కొడుకు కాదు. ఈ ఇంటికి పెద్దకొడుకు. ఆస్తులు అవసరం లేదన్న భాస్కరంకు అంతకంటె విలువైన ఆస్తిని, మీరు పోగొట్టుకున్న హక్కును భాస్కరంకు ఇస్తున్నాను.

రక్తం పంచుకుని పుట్టిన మీరు డబ్బు వ్యామోహంలో ఏ ఏ స్థితులలో ఉన్నారో తలచుకుంటె ఆ హక్కు మీకిస్తే నాకు మనశ్శాంతి లభించదు.

నేను భాస్కరంకు ఇచ్చే హక్కును మీరు గాని, చట్టంగానీ కాదనే అధికారం లేదు ఎవరికీ. చట్టప్రకారం ఇప్పుడు భాస్కరం పెద్దకొడుకు.

ఆ హక్కు ఏమిటో చెప్పనా ... రేపో, నేడో నేను శాశ్వతంగా కన్ను మూసినరోజున నాకు తలకొరివి భాస్కరం పెట్టాలి. ఈ హక్కు, ఈ అవకాశం భాస్కరంకు మాత్రమే చెందాలి. అందుకే ఇంత అర్జంటుగా ఈ తతంగం అంతా జరిపించాను'' అని ఆగిపోయాడు మాధవరావు.

ఆవేశంలో గుండెనొప్పి ఎక్కువైంది.

రామారావు, మధుల ముఖంలో నెత్తురు చుక్క లేదు

భాస్కరం కన్నీటితో తండ్రి పాదాలను నమస్కరిస్తే, అతని తలను నిమిరిన మాధవరావు చేతులు అలాగే ఉండిపోయాయి ★

### అంకితం

''కన్నకొడుకుగా భావించి నన్ను పెంచి, చదివించి, పెద్దవాణ్ణి చేసిన అన్నయ్య, వదినలైన లక్ష్మి, శ్రీ సత్యనారాయణలకు.''

— రచయిత